

# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 184 | పేజీలు 13 | వెల 4/- | బుధవారం 2 జూలై 2025




# ప్రజల పాలనకు కొత్త వెలుగు

*- సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తున్న సీఎం చంద్రబాబు*

- పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం
- గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్ల దోపిడీ
- మెగా డీఎస్సీకి అడ్డంకులు వేసినా.. నెలలోపే నియామకాలు
- డ్రగ్స్, గంజాయి అమ్మినవారిపై ఉక్కుపాదం
- కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాల నిర్వహణ
- రూ. 2,750 కోట్ల పెన్షన్ బడ్జెట్‌తో దేశానికే ఆదర్శం
- ప్రతి నియోజకవర్గంలో 150 పడకల ఆసుపత్రులు
- నిరుద్యోగ భృతి ప్రారంభానికి శ్రీకారం
- 'పీ4' ద్వారా పేదరిక నిర్మూలనకు వినూత్న దిశ
- ఒక్క ఏడాదిలోనే 5 లక్షల కోట్ల పెట్టుబడులు
- 4.5 లక్షల ఉద్యోగాలు
- పర్యాటక అభివృద్ధికి కొవ్వూరే కేంద్ర బిందువు
- కొవ్వూరు నియెజకవర్గం, మలకపల్లిలో పేదల సేవలో సీఎం చంద్రబాబు నాయుడు

## సీఎం కాన్వాయ్‌లో కామన్‌మ్యాన్ జర్నీ

*- చర్మకారుడిని కారులో తీసుకెళ్లిన సీఎం*



- పేదల కోసం ప్రత్యక్ష పాలనకు చక్కటి ఉదాహరణ
- ధర్మవరం నుంచి మలకపల్లి వరకూ పోశిబాబుతో కలిసి సీఎం ప్రయాణం
- అర్ధంగా మిగిలిన ఇంటికి జీవం పోసిన ముఖ్యమంత్రి
- 100 రోజుల్లో పూర్తి చేయాలంటూ ఆదేశం
- సీఎం పక్కన కూర్చొని మాట్లాడిన పోశిబాబు
- "ఇది దేవుడిచ్చిన వరం" అంటూ ఆనందం - పేదల సేవలో మానవత్వం పెంచిన కొవ్వూరు పర్యటన

>>>4లో..

## జిల్లా అభివృద్ధికి చిరునామగా మారనున్న మూలపేట పోర్టు

*- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు*

6

## ఉండవల్లిలో ప్రజల గుండె చప్పుడు విన్న నాయకుడు




- 66వ రోజు ప్రజాదర్బార్‌కు విశేష స్పందన
- ప్రజలను స్వయంగా కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి
- మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడు మోసం చేశాడు
- ప్రాణాంతక జన్యువ్యాధితో బాధపడుతున్న 9 నెలల చిన్నారిని కాపాడండి

>>>5లో..


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను





ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి

Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా

# ప్రజల పాలనకు కొత్త వెలుగు

## - సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తున్న సీఎం చంద్రబాబు

- ❑ పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం
- ❑ గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్ల దోపిడీ
- ❑ మెగా డీఎస్సీకి అడ్డంకులు వేసినా.. నెలలోపే నియామకాలు
- ❑ డ్రగ్స్, గంజాయి అమ్మినవారిపై ఉక్కుపాదం
- ❑ కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాల నిర్వహణ
- ❑ రూ. 2,750 కోట్ల పెన్షన్ బడ్జెట్‌తో దేశానికే ఆదర్శం
- ❑ ప్రతి నియోజకవర్గంలో 150 పడకల ఆసుపత్రులు
- ❑ రైతులకు సాగునీరు, ఎరువుల సరఫరాతో రైతుబంధువు సీఎం
- ❑ నిరుద్యోగ భృతి ప్రారంభానికి శ్రీకారం
- ❑ 'పీ4' ద్వారా పేదరిక నిర్మూలనకు వినూత్న దిశ
- ❑ ఒక్క ఏడాదిలోనే 5 లక్షల కోట్ల పెట్టుబడులు
- ❑ 4.5 లక్షల ఉద్యోగాలు
- ❑ పర్యాటక అభివృద్ధికి కొవ్వూరే కేంద్ర బిందువు
- ❑ కొవ్వూరు నియోజకవర్గం, మలకపల్లిలో పేదల సేవలో సీఎం చంద్రబాబు నాయుడు



**కొవ్వూరు, జూలై 1(ఎల్లో సింగం):**

ప్రతినెలా 1నే ఠంచనుగా అందిస్తోన్న పింఛన్లతో పల్లెలు కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరిట పింఛన్లు దోచేశారన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందన్నారు. కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సానమాండ్ర పోశిబాబు ఇంటికెళ్లి చర్మకార పింఛను అందించారు. అనంతరం పోశిబాబు కుటుంబీకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ నివాసానికి వెళ్లి వితంతు పింఛను అందించారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

### మన ప్రభుత్వమే అధిక పింఛన్లు ఇస్తోంది

'గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా వచ్చేవికావు. రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావు. కానీ మన ప్రభుత్వం వచ్చాక 1నే అన్నీ ఇస్తున్నాం. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా 1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. గత ప్రభుత్వం పింఛను పెంచుతామని ఏంచేసిందో చూశారుగా. పెద్దపెద్ద రాష్ట్రాలు పెన్షన్ పంపిణీలో మన దరిదాపుల్లో లేవు. ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నాము. తెలంగాణలో కేవలం రూ.8 వేల కోట్లు, కేరళలో రూ.7,200 కోట్లు పింఛను కోసం ఖర్చు చేస్తున్నారు' అని సీఎం వివరించారు.

### రాజకీయ ముసుగులో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కుదరదు

'గత ప్రభుత్వంలో వైకల్యం లేకున్నా పింఛన్లు ఇచ్చారు. ఐదేళ్లలో అరాచకాలకు పాల్పడ్డారు. రాజకీయ ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో కఠినంగా ఉంటాను. ప్రజా ప్రభుత్వంలో మోసాలకు తావులేదు. ఏడాదిగా పోటీ పడి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను. పింఛను ఇచ్చేప్పుడు నవ్వుతూ, సేవాభావంతో ఇవ్వాలని సూచించాను. మనం పవిత్రమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నాం. మీరు పెన్షన్ తీసుకున్న వెంటనే ఎంత డబ్బు తీసుకున్నారో యాప్‌లో ఒక మెసేజ్ వస్తుంది.

ఒకప్పుడు భర్త చనిపోతే వితంతువుకు పింఛను ఇచ్చేవారు కాదు. కానీ నేడు భర్త చనిపోతే వెంటనే ఆటోమేటిక్‌గా భార్యకు పింఛను ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. మూడు నెలల పింఛను ఒకేసారి తీసు కునేలా ఏర్పాట్లు చేశాం. రాష్ట్రంలో రెండు నెలలు పింఛను తీసుకోనివారు లక్షా 20వేల 461మంది ఉన్నారు. వీరికి పింఛను ఇవ్వకపోతే రూ.98 కోట్ల 19లక్షలు ప్రభుత్వానికి మిగులుతుంది. కానీ ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదన్నారు.

### కనీవిని ఎరుగని రీతిలో పుష్కరాలు

'వైసీపీ నేతలు మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ నెలలోగా ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎవరైనా డగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? ప్రజలను కాపాడుకోడానికి నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా నా ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించాను. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం. నేను, నా మిత్రుడు పవన్‌కల్యాణ్ చెప్పినట్టే మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నాం.

విధ్వంసంనుంచి వికాసంవైపు తీసుకెళ్తున్నాం. ఏడాది పాలన పూర్తి చేసి సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. సీఎం పదవి నాకు కొత్త కాదు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత ఐదేళ్లు జరిగిన విధ్వంసం నా జీవితంలో చూడలేదు. వ్యవస్థలు పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైంది. ప్రభుత్వ విభాగాలు పనిచేయలేదు. వాటన్నింటినీ అధ్యయనం చేయడానికి నాకే ఏడాది పట్టింది. 204 అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఒక్క తల్లికి వందనం పథకం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల అకౌంట్‌లో వేశాం. 1, 11వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు అవగానే వారికీ వేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

### రైతులకు అండగా నిలబడ్డాం

'రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు ఇస్తున్నాం. విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నాం. గత ప్రభుత్వంలా కాకుండా రైతులకు దగ్గరలో ఉన్న రైసు మిల్లులో ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించాం. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతుల అకౌంట్‌లో వేశాం. ఈ నెలలో కేంద్రం అన్నదాత సుఖీభవ కింద డబ్బు వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జమ చేసేస్తుంది. ఆగస్టు 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. యోగాంధ్ర ద్వారా రెండు గిన్నీస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు సాధించాం. యోగాంధ్ర నిర్వహణను ప్రధాని ప్రశంసించారు. ఆడబిడ్డపై చేయివేస్తే వారికి అదే చివరి రోజు. రాష్ట్రమంతటా సీసీ టీవీ కెమెరాలు పెడతాం. ఎవర్నీ వదిలిపెట్టను. రౌడీయిజాన్ని సహించం. నేను అభివృద్ధి చేస్తుంటే రాక్షసుల మాదిరి భగ్నం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం

'రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోంది. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. 9.5 లక్షల కోట్లమేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటిద్వారా 8 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. వాటిద్వారా 4 లక్షల 50 వేలమందికి ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో ఎంత

తరువాయి 3లో..


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

### మీరు పంపవలసినవి:

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ప్రజల పాలనకు కొత్త వెలుగు

## - సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తున్న సీఎం చంద్రబాబు



2వ పేజీ తరువాయి..

పెట్టుబడులు వచ్చాయో ఒక్క ఏడాదిలో అంతకంటే ఎక్కువ పెట్టుబడులు తెచ్చాం. వీలైనంత త్వరలో నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతాం. పోలవరాన్ని గత ప్రభుత్వం ఏవిధంగా భ్రష్టుపట్టించిందో మీరే చూశారు. డయాఫ్రం వాల్ మేము పూర్తిచేస్తే కాఫర్ డ్యామ్ పూర్తి చేయలేదు. ఆ భగవంతుడు పోలవరం పూర్తిచేసే బాధ్యత నాకే ఇచ్చారు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటాం. దేశంలో ఎక్కడారాని విధంగా 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ప్రాజెక్టు పోలవరం. అది ప్రమాదంలో పడకూడదు. డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పూర్తిచేస్తాం. గత ఐదేళ్లలో 4 శాతం పనులు పూర్తిచేస్తే నేను ఒక్క ఏడాదిలో 6 శాతం పూర్తిచేశాం' అని చంద్రబాబు వివరించారు.

### రాజకీయాల్లోకి రౌడీలు

'ఒకప్పుడు రాజకీయాల్లో రౌడీలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు నేరుగా వస్తున్నారు. వారే నేతలుగా తయారవుతున్నారు. తప్పు చేస్తే ఎవర్నీ వదలిపెట్టం. పాయకరావుపేట సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన ఆహారం పెట్టని అధికారులను సస్పెండ్ చేశాను. నేను ప్రతి అడుగూ ఆచితూచి వేస్తాను. వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు. వివేకా గుండెపోటుతో చనిపోయాడని సాక్షి టీవీలో స్క్రోలింగ్ వేస్తే అందరిలాగే నేనూ నమ్మాను. రూమంతా నెత్తురు ఉంటే కడిగేశారు. కొత్త బెడ్ షీట్ వేశారు. దేహానికి కుట్లు వేశారు. అంత్యక్రియలకు రెడీ అయ్యారు. వివేకా కుమార్తెకు అనుమానం వచ్చి పోస్టుమార్టమ్ చేయించమంది. గుండెపోటు కాదు గొడ్డలిపోటని పోస్టుమార్టమ్‌లో తేలింది. సాక్షి పేపర్‌లో నా చేతిలో కత్తి పెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. ఒక ముఖ్యమంత్రి అయినా ఆనాడు నేను నిస్సహాయుడినయ్యాను. ఆ రోజే అరెస్ట్ చేసి ఉంటే రాష్ట్రానికి మంచి జరిగేది. గత ఐదేళ్లు నన్ను బయటకు రానివ్వలేదు. నా ఇంటికి తాళ్లు కట్టారు. విశాఖ వెళితే తిరిగి పంపారు. తెనాలిలో రౌడీషీటర్లను పలకరించారు. ఇరుకు సందుల్లో మీటింగ్ వద్దంటే వినడంలేదు. కారు కింద వ్యక్తి పడితే తొక్కించి ఈడ్చి పక్కనపడేశారు. జగన్ కారు కిందే సింగయ్య పడ్డాడని పూర్తి ఆధారాలు లభించాయి. నేను ఎలాంటి వారితో రాజకీయాలు చేస్తున్నాను? నా జీవితంలో ఒక వ్యక్తిని కొట్టింది కూడా లేదు. ప్రజల కోసమే నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఒక పెళ్లి చేయాలంటే ఏడు తరాలు చూస్తారు. కానీ ఒక నేతను ఎన్నుకునేటప్పుడు గుడ్డిగా ఓటేస్తారా? ప్రజలు ఆలోచించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### కొవ్వూరు అభివృద్ధి బాధ్యత నాది

ఓవైపు గోదావరి, ఇంకోవైపు కడియం, మరోవైపు పాపికొండలు వంటి అందమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. పర్యాటకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తాం. కొవ్వూరులో డిగ్రీ కాలేజీ నిర్మిస్తాం. స్థానిక ప్రభుత్వాసుపత్రిని 150 పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేస్తాం. అలాగే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100నుంచి 150 పడకల ఆస్పత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

### పీ-4తో పేదరిక నిర్మూలన

పేదరికంలేని సమాజ సాధన లక్ష్యంగా పీ-4కు శ్రీకారం చుట్టాం. నేను కూడా చిన్న కుటుంబంలోనే పుట్టాను. దేవుని దయతో అంచెలంచలుగా ఎదిగాను. అంబేద్కర్, నరేంద్రమోదీ, ఎన్టీఆర్, పవన్‌కల్యాణ్ వంటివారు ఎందరో సాధారణ కుటుంబంలో పుట్టారు. బరోడా రాజు అంబేద్కర్‌కు చదువుకోవడానికి సాయం చేశారు. లండన్ వెళ్లేందుకు నెలకు రూ.12 డాలర్లు ఇచ్చారు. ఆ సాయంతో బాగా చదువుకుని దేశానికి రాజ్యాంగం రాశారు. అందరూ సమాజం వల్లే పైకి వచ్చారు. ఆర్థికంగా ఉన్నతిలో ఉన్న 10శాతం మంది కిందిస్థాయిలో ఉన్న 20 శాతంమందిని ఆదుకోవాలి. బిల్ గేట్స్ సంపాదించిన సొమ్ములో 99 శాతం తిరిగి సమాజానికి ఇచ్చేస్తున్నాడు. వేదాంత కంపెనీ కూడా 75శాతం సమాజానికి ఇచ్చేస్తోందని చంద్రబాబు ప్రజల్లో చైతన్యం నింపారు.

### మా కుటుంబాన్ని ఆదుకోండి..

మూలపర్తి నవ్యశ్రీ మాట్లాడుతూ... మా అమ్మానాన్న కూలికి వెళ్తారు. మేం ముగ్గురం ఆడపిల్లలం. ఒకరు వికలాంగురాలు. నేను డిగ్రీ చేశాను. పై చదువులు చదవాలని ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే మానేశాను. టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. మా చెల్లిని కూడా లోన్ తీసుకుని చదివిస్తున్నాం. సీఎం చంద్రబాబు మాకు పెన్షన్ మంజూరు చేశారు. 2019లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మాకు ఇల్లు మంజూరు చేశారు. అది గత ఐదేళ్లలో నిర్మాణంలోనే ఆగిపోయింది. ఆ నిర్మాణం పూర్తిచేయమని కోరుతున్నాం. మా కుటుంబాన్ని ఆదుకుంటే నేను కూడా బాగా స్థిరపడి మరిన్ని కుటుంబాలను ఆదుకుంటానని విన్నవించుకుంది.

దీనిపై మార్గదర్శి మాట్లాడుతూ.... నేనూ చిన్న కుటుంబం నుంచే వచ్చాను. ప్రభుత్వ పాఠశాలలో చదివాను. బిట్స్ బిలానీలో ఆర్గానిక్ కెమెస్ట్రీలో పీహెచ్‌డీ చేశాను. తాళ్లపూడి మండలంలో ఠాకూర్ లేబరెటరీస్ స్థాపించాము. ఆ సంస్థనుంచి 1500 మందికి ఉపాధి కల్పిస్తున్నాము. ఆ కుటుంబ బాధ్యత మేము తీసుకుంటాము. ఆ అమ్మాయిని చదివిస్తాను. మా సంస్థలో జాబ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.... ఆర్థిక సంస్కరణలు వచ్చాక పీ-3 వచ్చింది. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వంతో అవగాహన చేసుకున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశారు. తిరిగి తీర్చారు. నేను చిన్నప్పుడు ఎన్నో ఇబ్బందులతో చదువుకున్నాను. అవకాశాలను ఉపయోగించుకుని ముందుకువెళ్ళాను. ఒకప్పుడు జన్మభూమి పిలుస్తోంది రా అంటే ప్రపంచంలోని తెలుగువారు ముందుకొచ్చి చాలా పనులు చేశారు. ఆగస్టు 15నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, కనీసం లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహిస్తాం. దానికి టాటా, బిర్లా, అదానీ, జిందాల్ వంటివారిని పిలుస్తానని తెలిపారు.








# సీఎం కాన్వాయ్‌లో కామన్‌మ్యాన్ జర్నీ

## - చర్మకారుడిని కారులో తీసుకెళ్లిన సీఎం

- పేదల కోసం ప్రత్యక్ష పాలనకు చక్కటి ఉదాహరణ
- ధర్మవరం నుంచి మలకపల్లి వరకూ పోశిబాబుతో కలిసి సీఎం ప్రయాణం
- అర్ధంగా మిగిలిన ఇంటికి జీవం పోసిన ముఖ్యమంత్రి
- 100 రోజుల్లో పూర్తి చేయాలంటూ ఆదేశం
- సీఎం పక్కన కూర్చొని మాట్లాడిన పోశిబాబు
- "ఇది దేవుడిచ్చిన వరం" అంటూ ఆనందం
- వృత్తి, కుటుంబం, సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు
- కిరాణా దుకాణం వద్ద వ్యాపార స్థితిగతులపై చర్చ, సూచనలు
- పేదల సేవలో మానవత్వం పెంచిన కొవ్వూరు పర్యటన







**అమరావతి, జూలై 1(ఎల్లో సింగం):**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ కిరాణా దుకాణం వద్ద ఆగారు. దుకాణదారు వ్యాపారం ఎలా ఉందంటూ వాకబు చేశారు. కిరాణా దుకాణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకో వచ్చని దుకాణ యజమానికి సూచనలిచ్చారు. అదే సమయంలో ఆ దుకాణం వద్ద వస్తువులు కొనుగోలు చేస్తున్న చర్మకారుడు పోశిబాబును ఆప్యాయంగా పలకరించారు. చర్మకార వృత్తిలో అవసరమైన ఉపకరణాలు ఎక్కడినుంచి తెచ్చుకుంటావని ఆరా తీశారు. పోశిబాబు చెప్పిన అంశాలను సీఎం ఆసక్తిగా విన్నారు. గతంలో వ్యాపారాలు చేసుకునే వారిని బెదిరించే వారని, ఇప్పుడు ఆ బెదిరింపులు తగ్గాయని సీఎంకు కిరాణా దుకాణదారు వివరించారు. అనంతరం చెప్పులు కుట్టడంతోపాటు మేదరపని కూడా చేస్తానని పోశిబాబు సీఎంకు తెలిపారు. డప్పు కొట్టేవాళ్లకు ఇచ్చే పెన్షన్ అందుతోందా? అంటూ పోశిబాబును సీఎం ఆరా తీశారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలోనే వెయ్యి రూపాయల పెన్షన్ తీసుకున్నానని.. ఇప్పుడు రూ.4 వేలు తీసుకుంటున్నానని సీఎంకు చెప్పారు. మీ కులవృత్తిని కూడా చూస్తానంటూ పోశిబాబును తన కారులో కూర్చొబెట్టుకున్న సీఎం ఆయన ఇంటికి తీసుకెళ్లారు. కారులోనే మార్గమధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు- చర్మకారుడు పోశిబాబు మధ్య సుదీర్ఘ సంభాషణ చోటు చేసుకుంది. సుమారు రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి పక్కన కూర్చొనే అవకాశం తనకు దేవుడిచ్చిన వరమని పోశిబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే తాను పేదల గురించి తెలుసుకోవడానికే వచ్చానని సీఎం స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తనలాంటివాళ్లు చాలా ఇబ్బంది పడ్డారని.. రాష్ట్రం అడుగంటి పోయిందని పోశిబాబు ముఖ్యమంత్రితో అన్నారు. ప్రజలందరి జీవన ప్రమాణాలు మెరుగవ్వాలనేదే తన ప్రయత్నమని సీఎం చంద్రబాబు వివరించారు. అనంతరం డప్పు కళాకారుడిగా ఆయనకు రూ.4 వేల రూపాయల పెన్షన్‌ను అందించారు. 2018లో ఇల్లు ఇచ్చారు కానీ.. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంవల్ల తాను ఇంటిని కట్టుకోలేక పోయానని పోశిబాబు సీఎంకు ఫిర్యాదు చేశారు. కారు దిగి పోశిబాబు ఇంటికి వెళ్లి.. ఆయన తయారు చేసిన డోలు, డప్పులు, చెప్పులు, మేదర వస్తువులను ముఖ్యమంత్రి పరిశీలించారు. పోశిబాబు ఇంటిగట్టుపై కూర్చొని ఆయనతో సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు ఇంట్లోకి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. పేదరికంనుంచి బయటపడాలంటే తానేం చేయాలని చంద్రబాబు ప్రశ్నించారు. తన ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లులు ఇప్పించాలని, చెప్పులు కుట్టే దుకాణం ఏర్పాటుకు ఆర్థికసాయం కావాలని చర్మకారుడు పోశిబాబు సీఎంను కోరారు. దీనిపై స్పందించిన సీఎం వెంటనే మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. 100 రోజుల్లోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వమిచ్చే డబ్బుతోపాటు అవసరమైతే తాను ఆర్థిక సాయం చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పోశిబాబు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి ఆయనకు డబ్బులు చెల్లించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావటం.. అనుకోని వరాలివ్వటంతో చర్మకారుడు, డప్పుకళాకారుడైన పోశిబాబు కుటుంబం అమితానందాన్ని వ్యక్తం చేసింది.











# ఉండవల్లిలో ప్రజల గుండె చప్పుడు విన్న నాయకుడు



## - 66వ రోజు ప్రజాదర్బార్‌కు విశేష స్పందన







- **ప్రజలను స్వయంగా కలసి అర్జీలు స్వీకరించిన మంత్రి**
- **మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడు మోసం చేశాడు**
- **ప్రాణాంతక జన్యువ్యాధితో బాధపడుతున్న 9 నెలల చిన్నారిని కాపాడండి**

**ఉండవల్లి, జూలై 1(ఎల్లో సింగం):**

ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఉదయం ఉండవల్లి నివాసంలో 66వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు స్వయంగా మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించారు. ప్రతిఒక్కరి అర్జీ పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిఒక్కరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ సజ్జల సన్నిహితుడి మోసం

తమ కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తామంటూ అప్పటి వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అండతో తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట, వాడపాలెంకు చెందిన సజ్జల సన్నిహితుడు అడపా ప్రేమ్ చంద్, గుత్తుల అవినాష్, కట్టెవాటి బాలిరెడ్డి రూ.1.20 కోట్లు తీసుకుని మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు... మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. తాను మెడికల్ సీటు గురించి ప్రశ్నించగా.. అప్పటి సీఎంవో అధికారి ధనుంజయరెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తానంటూ రెండు కోట్లు డిమాండ్ చేశారన్నారు. అంత సొమ్ము చెల్లించలేమని చెప్పడంతో తాము కట్టిన నగదుకు బెంగుళూరులోని రామయ్య మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామంటూ తీసుకెళ్లి సీట్ అలాట్ మెంట్‌కు సంబంధించి నకిలీ లేఖను చేతిలో పెట్టి మోసం చేశారని తెలిపారు. నగదును తిరిగి ఇవ్వాలని కోరగా సజ్జల పేరుచెప్పి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తప్పుడు పత్రాలతో తమను మోసం చేశారని, తమకు రావాల్సిన నగదును తిరిగి ఇప్పించాలని మంత్రి నారా లోకేష్‌కు సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం కంతేరులో తమ కుటుంబానికి చెందిన 0.70 ఎకరాల వ్యవసాయ భూమిని ఐదేళ్ళ క్రితం విక్రయించామని, అయితే పొలం విక్రయం తాలూకా బాకీ ఉన్న రూ.12 లక్షల నగదు ఇవ్వకుండా గ్రామానికి చెందిన విష్ణు, రాము తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని ఉండవల్లికి చెందిన కల్లం విజయలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తమకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఎస్ఎంఏ(స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ) అనే ప్రాణాంతక జన్యు వ్యాధితో బాధపడుతున్న తమ 9 నెలల బాలుడికి వైద్యసాయం అందించి చిన్నారి ప్రాణాలు కాపాడాలంటూ ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన జొన్నాడ సాయిరామ్ విజ్ఞప్తి చేశారు. ప్రతి 10వేల మందిలో ఎకరు ఎస్ఎంఏతో జన్మిస్తారని, ప్రపంచంలో ఖరీదైన జోల్ జెన్ స్మా (zolgensma) మందు ఒక్కటే దీనికి నివారణ అని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోట్ల ఖరీదు చేసే ఇంజక్షన్ అయినందున సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమకు ఆ ఇంజక్షన్ కొనుగోలు చేసే ఆర్థికస్థోమత లేదని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం తరపున వైద్యసాయం అందించి తమ చిన్నారిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడినైన తనను వైసీపీ ప్రభుత్వ హయాంలో లేటి సుధీర్, గంధం ప్రసన్నాంజనేయులు, వైసీపీ కౌన్సిలర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, తన ఇంటిని కూల్చడంతో పాటు తన 2.50 ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలం, తిమ్మసముద్రానికి చెందిన తోటకూర వెంకట సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

పల్నాడు జిల్లాలోని బిషప్స్, పాస్టర్స్, క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పాస్టర్స్ అందరికీ ప్రభుత్వం నుంచి మ్యారేజీ లైసెన్స్‌లు మంజూరుచేయడంతో పాటు పల్నాడు జిల్లాలోని అర్హులైన దైవ సేవకులకు ప్రతి నెల రూ.5వేలు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. చర్చి స్థలాలకు ధృవీకరణ పత్రం, చర్చిల నిర్మాణం, మరమ్మతులకు నిధులు కేటాయించాలన్నారు. క్రిష్టియన్ కమ్యూనిటీ హాల్స్‌ను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు అర్హతకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని విజయవాడ విద్యాధరపురానికి చెందిన బి.చంద్రలేఖ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సాక్షర భారత్(వయోజన విద్య) కార్యక్రమంలో సుమారు 9 ఏళ్ల నుంచి పనిచేసి నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాల అభివృద్ధికి కారణమైన సుమారు 1840 మంది గ్రామ సమన్వయకర్తలకు న్యాయం చేయాలని ఉమ్మడి విజయనగరం జిల్లా సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తల యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.









# జిల్లా అభివృద్ధికి చిరునామగా మారనున్న మూలపేట పోర్టు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**- పోర్టు కు వెళ్లే ప్రధాన రహదారి స్వయంగా పరిశీలించిన మంత్రి వర్యులు**

**- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**- శరవేగంగా పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సంతృప్తి వ్యక్తం చేసినమంత్రి వర్యులు**

టెక్కలిజూలై 01/(ఎల్లో సింగం)

ములపేట పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్న వేల సమీప రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం మూలపేట పోర్టుకు వెళ్లే రహదారిని పరిశీలించారు. పోర్టు నిర్మాణంకు భూములు ఇచ్చిన వారికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్లో సాగు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.రహదారికి ఇరువైపులా ఉన్న భూములను స్వయంగా పరిశీలించారు. అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలు సావధానంగా విన్న మంత్రి వర్యులు పరిష్కారం స్తామని తెలిపారు.

అనంతరం పోర్టు నిర్మాణ పనులు స్వయంగా పర్యవేక్షణ చేశారు.





శరవేగంగా పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి వర్యులు. జిల్లా అభివృద్ధికి చిరునామగా మారనున్న మూల పేట పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న సందర్భంగా

సంతోషంగా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణ, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లాలో ప్రారిశ్రామిక అభివృద్ధికి చర్యలు**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పోర్టు పరిశీలించిన ఆనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.భోగాపురం విమానశ్రయం నుంచి మూలపేట పోర్టు వరుకు ఆరులైన్లు రహదారి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తద్వారా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతాన్ని ప్రారిశ్రామికహబ్ తయారు అయ్యేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే నాలుగు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందు వస్తున్నారని,అన్నారు. పోర్టు నిర్మాణతో పాటు అనుబంధ పరిశ్రమలు వేస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని అన్నారు.పారిశ్రామిక వేత్తలు ఈ ప్రాంతాన్ని కూడా వారు పరిశీలన చేశారని అన్నారు. నిర్వాసిత గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని చెప్పారు. ఆ ప్రాంతంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి వర్యులు**

టెక్కలి జూలై 01/(ఎల్లో సింగం)

కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని గౌరవ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుగారు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం టెక్కలి లో రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రైతుసంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. రైతులకు రాయితీపై యంత్రాలను పంపిణీ చేశామని చెప్పారు.శివారు భూములకు కూడా ఈ ఖరీఫ్‌లో పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.దాత



సుఖీ భవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పులివర్తి నాని

## ఏనుగుల దాడిలో మృతి చెందిన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కూటమి ప్రభుత్వం.

చిన్న గొట్టిగల్లు జులై 1/ఎల్లో సింగం

తిరుపతి డిఎఫ్ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని డీఎఫ్ఓ వివేక్ కుటుంబ సభ్యులకు ఆ ఆర్థిక సాయం అందించారు.చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ దాసరిగూడెం కు చెందిన ఆర్. సిద్దయ్య కొద్దిరోజుల క్రితం ఏనుగుల దాడిలో మృత్యువాత పడ్డారు. ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. తిరుపతి డిఎఫ్ఓ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని డీఎఫ్ఓ వివేక్ చేతుల మీదుగా పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ



చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వానికి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు.

# దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

**- ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం**

**- అందుకే మాది మించి ప్రభుత్వం**

**- పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు: జూలై 01/(ఎల్లో సింగం)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని వారు తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు మంగళవారం చిత్తూరులోని

సి యం కె రోడ్డు, కె.ఆర్.పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పాల్గొన్నారు.

వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.కె.ఆర్.పల్లిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. పాల్గొన్నారు.

వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శు భపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి..,,ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.

# దక్షతకు మారుపేరు ఏపీ సీఎం చంద్రబాబు

**- ఏడాదిలోనే సుపరిపాలనకు తొలి అడుగేసిన కూటమి ప్రభుత్వం**

**- అందుకే మాది మంచి ప్రభుత్వం....**

**- పింఛన్ల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియల శిరీష భాస్కర్**





రంపచోడవరం జూలై 1 ఎల్లో సింగం (ప్రతినిధి):

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్షతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సూపరిపాలనకు తొలి అడుగేసిందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేసి, ప్రశంస లందుకుంటోందని ఆమె తెలిపారు. అందుకే మాది ప్రజల మెచ్చిన మంచి ప్రభుత్వమన్నారు.మంగళవారం రంపచోడవరంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ పాల్గొన్నారు.వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం.., ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏ ప్రభుత్వం చేయలేని పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగడం శుభపరిణామం అన్నారు. పేదలు లేని సమాజ స్థాపనే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వతో ముఖాభివృద్ధి కోసం సంస్కరణలకు శ్రీకారం చుట్టి...,ఏడాదిలోనే అద్భుతమైన వృద్ధిని వృద్ధిరేటును సాధించడం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు.

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 1 (ఎల్లో సింగం ప్రతినిధి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్లైన్లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**- ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ నడింపల్లి బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**

**- కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు**

**- ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**





చంద్రగిరి జులై 1(ఎల్లో సింగం):

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా మంగళవారం చంద్రగిరి మండలం పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో అధికారులు,కూటమి పార్టీ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జూలై 1వ తేదీన వృద్ధులు వికలాంగులు వితంతువులు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం విధిగా కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. దానిలో భాగంగా నడింపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి కాలనీలోని బీసీ కాలనీలో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేసి కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకన్నారు. చంద్రగిరి మండలంలో అధికారులచోరవతి ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు. చేతల ప్రభుత్వం అని.

ప్రజల కష్టాలను సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలిపిన ఎమ్మెల్యే . కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు



తిరుపతి జూలై 1/ఎల్లో సింగం

మాజీ %ఖణూా% ఛైర్మెన్, ప్రస్తుత తిరుపతి పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు యాదవ్ కార్పొరేషన్ ఛైర్మెన్గా సేవలందిస్తున గొల్ల నరసింహ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు పాల ముంతల సుబ్బు యాదవ్ రెస్పాన్సిబుల్ యాదవ్ జాయింట్ యాక్షన్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు

## ఇసుక అక్రమ రవాణా పై రెవెన్యూ దాడులు

### మౌనం వహించిన మైనింగ్ శాఖ






(01జులై, వేటపాలెం, ఎల్లో సింగం ప్రతినిధి)

వేటపాలెం మండలంలో గత వారం రోజులుగా రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై విరుచుకుపడుతున్నారు. మంగళవారం ఉదయం పందిళ్లపల్లి నుంచి వేటపాలెం మంకెనవారిపాలెం ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను లూథరన్ చర్చి వద్ద వీఆర్వో తన్నీరు కృష్ణవేణి, వీఆర్ఏ నయోమి అడ్డుకుని పర్మిషన్స్ తనిఖీ చేయగా ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ పట్టుబడిన విషయాన్ని వీఆర్వో తహసిల్దార్ గోపికృష్ణకు సమాచారం ఇచ్చారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకపోవడంతో పాటు ఇసుక రవాణా సమయంలో పరదాలు లేకపోవడం వెనుక డోర్ లేకపోవడం గమనార్హం.ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ పట్టుబడిన విషయాన్ని వీఆర్వో తహసిల్దార్ గోపికృష్ణకు సమాచారం ఇచ్చారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకపోవడంతో పాటు ఇసుక రవాణా సమయంలో పరదాలు లేకపోవడం వెనుక డోర్ లేకపోవడం గమనార్హం. పట్టుబడిన ఈశ్వర్ ట్రాక్టర్ ను తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ కార్యాలయంకు తరలించారు

మౌనం వహించిన మైనింగ్ శాఖ

చీరాల నియోజకవర్గం లో ఇసుక అక్రమ రవాణా పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు దాడులు జరుగుతున్నా, జిల్లా మైనింగ్ శాఖ అధికారులు మౌనం వహించడం పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. సోనపోరంబోకు, అసైన్డ్, ఫారెస్ట్, వాన్ పిక్ భూములలో అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇటీవల వేటపాలెం మండలం అదనపు బాధ్యతలు చేపట్టిన చీరాల తహసిల్దార్ గోపికృష్ణ ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించారు. ఇంత జరుగుతున్న జిల్లా మైనింగ్ శాఖ అధికారులు స్పందించడం లేదని ఇసుక అక్రమ రవాణా దారులతో కుమ్మకు అయ్యారనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు దాడులు జరుగుతున్నా, జిల్లా మైనింగ్ శాఖ అధికారులు మౌనం వహించడం పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. సోనపోరంబోకు, అసైన్డ్, ఫారెస్ట్, వాన్ పిక్ భూములలో అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఇటీవల వేటపాలెం మండలం అదనపు బాధ్యతలు చేపట్టిన చీరాల తహసిల్దార్ గోపికృష్ణ ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించారు. ఇంత జరుగుతున్న జిల్లా మైనింగ్ శాఖ అధికారులు స్పందించడం లేదని ఇసుక అక్రమ రవాణా దారులతో కుమ్మకు అయ్యారనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

## గుడ్ అండ్ బ్యాడ్ టచ్, శక్తి యాప్‌ల అవగాహన సదస్సు

**-గుడ్ అండ్ బ్యాడ్ టచ్, శక్తి యాప్‌ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా శక్తి బృందాలు**

**-ముత్తయిపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన శక్తి బృందం ఎస్ఐ అనిత**




(జులై 1, బాపట్ల, ఎల్లో సింగం ప్రతినిధి)

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని పాఠశాల విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేధ చట్టం, శక్తి మొబైల్ యాప్ ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా శక్తి బృందాల ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు సూచనల మేరకు బాపట్ల హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం ఇన్‌చార్జి ఎస్ఐ అనిత మంగళవారం బాపట్ల మండలం ముత్తయిపాలెం గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ, మహిళలకు, విద్యార్థినులకు భద్రత కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా నలుగు శక్తి బృందాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే "శక్తి యాప్" ఆవశ్యకత, చట్టపరంగా మహిళలకు ఉన్న హక్కులు తదితర విషయాల గురించి అవగాహన కల్పించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి ప్రతి విద్యార్థినికి అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు తప్ప ఇతరులు శరీరంలో ఎక్కడెక్కడ తాకితే అది బ్యాడ్ టచ్ అయ్యే అవకాశముందనే విషయం వివరించారు. ఎవరైనా బ్యాడ్ టచ్ చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే గట్టిగా అరవాలని, అక్కడి నుండి తప్పించుకోవాలని సూచించారు. ఆ విషయం ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. మహిళలు, విద్యార్థినులు ఏదైనా అనుకోని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, పోలీస్ శాఖ తక్షణ సహాయం పొందేందుకు "శక్తి మొబైల్ యాప్" ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్‌లోని %బాూ% బటన్ నొక్కిన వెంటనే సంబంధిత పోలీస్ సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని సహాయం అందిస్తారని వివరించారు. మహిళలు, విద్యార్థినులు తప్పక "శక్తి యాప్" వారి మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ అనిత, హెడ్‌క్వార్టర్ శక్తి బృంద సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కె శ్రీరాములు

**తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు సన్మానం**

**వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కోనంగి శ్రీరాములు**



తిరుపతి జూలై 1/ఎల్లో సింగం

ఈరోజు ఉదయం తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గజ మాల తో సత్కరించిన తిరుపతి పార్లమెంట్ వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కోనంగి శ్రీరాములు తిరుపతి పార్లమెంట్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల లో భాగంగా వడ్డెర సంఘం నేతలు దేరంగుల కుమార్ తమ్మిశెట్టి రమణ ఉప్పు తిరుమల లు పాల్గొని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు

# పేదల కళ్ళల్లో ఆనందం చూసాం

**- పెన్షన్ల పంపిణీలో సీఎం చరిత్ర సృష్టించారు**

**- మంత్రి నారాయణ ,ఎంపీ వేమిరెడ్డి**

**- 42 వ డివిజన్ మన్సూర్ నగర్ లో పండగలా పెన్షన్ ల పంపిణీ**

**- పెన్షన్ ల పంపిణీ లో పాల్గొన్న మంత్రి నారాయణ ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి .**

**- ఘన స్వాగతం పలికిన మహిళలు**

**- వృద్దులు ,వికలాంగులు ,వితంతువులకు ఇళ్ళ వద్దే పెన్షన్ లు అందించిన మంత్రి ,ఎంపీ**

**- నేతలే తమ ఇంటికి వచ్చి పెన్షన్ అందచేయటంతో ఆనందంలో మునిగిపోయిన పెన్షన్ దారులు**

**- పెన్షన్ దారుల యోగక్షేమాలు అడిగితెలుసుకొన్న మంత్రి ,ఎంపీ**



నెల్లూరు :జులై 1 ఎల్లో సింగం ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు చలువతో రాష్ట్రంలోని పెన్షన్ దారులకు ప్రతీ నెలా పెద్దపండుగ లాంటిదే అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు .ఆర్థిక పరిస్థితిని వైఎస్సార్సీపీ అధోగతి పాలు చేసినా ఇచ్చిన మాటప్రకారం నాలుగువేల పెన్షన్ అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు .నెల్లూరు సిటీ నియోజకవర్గం లోని 42 వ డివిజన్ మన్సూర్ నగర్లో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ ,నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.మంత్రి ,ఎంపీలకు స్థానిక మహిళలు ఘనస్వాగతం పలికారు .ఇంటింటికీ తిరిగి వృద్దులు ,వికలాంగులు ,వంటరి మహిళలకు పెన్షన్ డబ్బులను స్వయంగా అందచేశారు .వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు .అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ పండుగలా పెన్షన్ ల పంపిణీ సాగుతోందన్నారు. రాష్ట్రం లో 67 లక్షల మందికి తెల్లవారి నుంచే పెన్షన్ల పంపిణీ ప్రక్రియ మొదలయిందన్నారు. పెన్షన్ దారుల కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు .34 వేల కోట్లు ఏడాదికి పెన్షన్ లకు ఖర్చు అవుతోందని ,భారతదేశంలో ఎక్కడా కూడా అంత మొత్తం చెల్లించట్లేదని తెలిపారు .ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసి ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని ఆరోపించారు .డబ్బులు లేకపోయినా సీఎం పరిపాలనా అనుభవంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారన్నారు .మూడు విడతల్లో రైతులకు 20 వేలు అందిస్తున్నామన్నారు .ఆగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సుప్రయాణం అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు .20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్డీయే మానిఫెస్టోలో పెట్టడం జరిగిందని ఆ లక్ష్యాన్ని ఛేదించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ,యువనేత లోకేష్ శ్రమిస్తున్నారని అన్నారు .మానిఫెస్టో లో చెప్పినవన్నీ వందశాతం అమలు చేస్తామని స్పష్టం చేసారు .ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షలా నలభై వేల పెన్షన్ లబ్ధిదారులకు 130 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు .రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా మాటప్రకారం 4 వేల పెన్షన్ చెల్లించి సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారన్నారు .పంపిణీకి వెళ్లినప్పుడు పేదలు ,వికలాంగులు ,వితంతువులు సీఎం కు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు .వాళ్ళ ఆనందం చూస్తే చాలా సంతోషంగా ఉందని చెప్పారు. వైఎస్సార్సీపీ చెడు ఆలోచనలతో తప్పుడు ప్రచారం చేస్తోందని, చేసిన మంచిని టీడీపీ కార్యకర్తలు జనం లోకి తీసుకెళ్లాలని క్యాడర్ కి పిలుపునిచ్చారు .రాత్రి,పగలు తేడా లేకుండా మంత్రి నారాయణ అభివృద్ధికి కృషిచేస్తున్నారని .ఇటువంటి మంత్రి మనకి ఉండటం అదృష్టం గా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ,మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి ,క్లస్టర్ జాకీర్ ,కో క్లస్టర్ మైనుద్దీన్ ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతి పథకం అవసరం

**- ఘనంగా దిశ కమిటీ రెండవ సమావేశం**

**- వివిధ అంశాలపై కూలకషంగా చర్చించిన దిశ కమిటీ చైర్మన్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**- కేంద్ర ప్రభుత్వం అందిస్తున్ ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**






కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువచేసి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఒ. ఆనంద్ గారితో కలిసి రెండవ దిశ కమిటీ మీటింగ్ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కమిటీ చైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తక్షణమే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. దిశ సమావేశంలో పలు అంశాలపై కూలంకషంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని విభాగాల్లో అధికారుల చర్యలపై ఆయన ఆరా తీశారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ శాఖ నుంచి ప్రారంభమైన దిశ కమిటీ సమావేశం.. దాదాపు అన్ని విభాగాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఎంఎస్ఎంఈకి జిల్లాలో ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఆయన ఆరా తీశారు. ప్రధాన్‌మంత్రి గ్రామ్ సడక్ యోజనపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. భూసార పరీక్షలు 31,231 నిర్వహించడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 29,714 శాంపిల్స్ను కలెక్ట్ చేయడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్ వినియోగానికి 5700 మంది రైతులకు అందించడం జరిగిందన్నారు. గ్రామీణ మౌలిక వసతుల ఫండ్ కింద 24 ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందని, దానికి 30 కోట్ల రూపాయలు అంచనా జరిగిందన్నారు. జిల్లాలోని 2934 అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 89,577 మందికి ఇళ్లు మంజూరు చేయగా 25640 ఇళ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎంపీ వేమిరెడ్డి సూచించారు. జిల్లాలో 9 మెగా ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు ఉన్నాయని మరియు 33 లార్జ్ పరిశ్రమలు ఉన్నాయని సుమారుగా 19 మందికి ఉపాధి లభిస్తున్నట్లు పరిశ్రమల విభాగం అధికారులు తెలపగా.. పీఎం విశ్వకర్మ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రజలలో అవగాహన కల్పించి, లబ్ధిదారుల సంఖ్య పెంచాలని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడిగిన వెంటనే కొన్ని పనులను నిధులను మంజూరు చేయించిన పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్ ఉజ్వల యోజన కింద మరింత మందిని చేర్చే విధంగా అవకాశం ఉంటే ప్రతిపాదన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దానికోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకానికి అర్హులైన అందరికీ అందాలన్నారు. గతంలో జరిగిన దిశ మీటింగ్ కు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టులను ఈరోజు జరిగిన దిశ మీటింగ్ సంబంధించి యాక్షన్ టేకెన్ నివేదికలను అందజేయాలన్నారు. సర్పంచ్ రాజ కుమారి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆ పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమంలో సుమారు 18 అంశాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సీఈఓ మోహన్ రావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా చేతులతో పింఛను ఇవ్వడం..నాకెంతో సంతృప్తినిస్తోంది

## ఉదయాన్నే వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం జిల్లా, సంతబోమ్మాళి**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబోమ్మాళి మండలం ఉమిలాడ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారు అచ్చెన్నాయుడు మంగళవారం ఉదయాన్నే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు మంత్రి స్వయంగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ ఫథకాలు సంతృప్తినిస్తున్నాయని, ప్రతినెల ఉదయాన్నే ఇంటికి తెచ్చి ఇవ్వడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

**పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33 వేల కోట్లు కూటమి ప్రభుత్వం అందచేస్తుంది**

నియోజకవర్గంలో పేదల సేవలో పేరిట నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33, వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి నెలా 63 లక్షల మందికి 28 రకాల పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాలలో ఇంత మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని, మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోందని చెప్పారు. పేదలకు భరోసా ఇచ్చే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని పింఛను ఇవ్వడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని, అందుకే ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. ప్రజల స్థితిగతులు, సాధకబాధలు తెలుసుకోవడంతో పాటు, నా చేతులతో పింఛను ఇవ్వడం....నాకెంతో సంతృప్తినిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఎసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్ ,ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారులు, తెలుగు దేశం ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

**జోరు వానలో మంత్రి అచ్చెన్న పర్యటన..**

సంతబొమ్మాళి మండలం ఉమిలాడ, జగన్నాథపురం గ్రామాల్లో జోరు వానలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటన సాగిస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమం, సీసీ



రోడ్లు, బీచ్ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు . అయితే ఈ సందర్భంలో జోరుగా వర్షం పడిన రాష్ట్ర మంత్రి తన పర్యటన కొనసాగించడం ఆయన పనితీరుకు నిదర్శనీయమని అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**- పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందన్న ఎమ్మెల్యే**

**- 30రోజుల్లో కాదు 15రోజుల్లోనే పూర్తి చేసి నెంబర్ వన్ గా నిలుద్దాం**

**- చేసిన మంచిని.. చేయబోయే అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్న దగ్గుపాటి**





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీలలోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలో మనం చేసిన అభివృద్ధి గురించి.. ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతి బురీత్ ఇన్ ఛార్జ్ దీనికి బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రతిరోజు 30ఇళ్లకు తగ్గకుండా వెళ్లి.. ప్రతి ఇంట్లో మూడు నుంచి ఐదు నిమిషాలు సమయం కేటాయించాలన్నారు. మనం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. అలాగే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ఆ విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే కూడా తెలుసుకోవాలని సూచించారు. డివిజన్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ఇందులో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే ఎక్కడెక్కడ మనం పర్యటించామన్నది.. పార్టీ ఇచ్చిన యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని పార్టీ నిశితంగా పరిశీలిస్తోందని దీనిని పార్టీ నాయకులు గమనించాలని సూచించారు. అలాగే పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జగన్ చెబుతున్న అబద్దాల గురించి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జీవిత కాలం అబద్దాలు చెబుతూనే ఉంటారని ఈ ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో తీసుకొచ్చారన్నారు. 8లక్షల 50 వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారన్నారు. మన జిల్లాలో 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. రాప్తాడులో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో రేమండ్ పరిశ్రమను తీసుకొచ్చారని దీని ద్వారా 5వేల మందికి ఉపాధి కూడా కల్పించాలన్నారు. గత ఐదేళ్లలో రౌడీ షీటర్, గంజాయి వంటి వాటితో క్రైమ్ రేట్ ఏ విధంగా ఉంది.. ఇప్పుడు వాటిని పూర్తిగా నియంత్రించి నేరాలను ఎలా తగ్గిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల సంక్షేమం కోసం 45 వేల కోట్లు కేటాయింపులు వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# మచిలీపట్నం సబ్ డివిజన్ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి



**మచిలీపట్నం::: జులై 1::ఎల్లో సింగం న్యూస్**

మచిలీపట్నం పరిధిలో రాత్రి సమయాలలో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 దాటిన తర్వాత ఎవరు కూడా రోడ్లపై అకారణంగా వాహనాలతో తిరగవద్దని మనవి చేస్తున్నాము.

ఒకవేళ ఎవరైనా ఆ సమయంలో బయటకు రావాల్సి వస్తే వాహనానికి సంబంధించిన పూర్తి ధ్రువపత్రాలను వెంట తీసుకురావలెను.అలా కాని పక్షంలో ఆ వాహనాలను నేరం జరగటానికి ఉపయోగించిన వాహనాలుగా గుర్తించి ఆ వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. అలాగే 11 గంటలు దాటిన తర్వాత కొన్ని వ్యాపార దుకాణాలు(టీ స్టాల్స్, సిగరెట్లు అమ్మే దుకాణాలు) తెరిచి ఉంచడం జరుగుతుందని పోలీసు వారి దృష్టికి రాగా, దానిపై ప్రత్యేక దృష్టి సారించి సమయం దాటిన తర్వాత కూడా మూసి వేయకుండా ఉంచిన దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరిగింది. కావున నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సమయం దుకాణాల తెరిచి వ్యాపారాన్ని కొనసాగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరుగుతుంది.

# వడ్డీ లేని రుణాల పత్రాలు అందజేసిన-డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ జులై 1 ఎల్లో సింగం**

డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌లో ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ మహిళల పొదుపు సంఘాలకు జీవనోపాధి కోసం ప్రతి ఒక్కరికి వడ్డీ లేని రూ. 50,000 రుణంగా మంజూరు చేయబడింది. ఈ పథకం కింద కొచ్చేరువు గ్రామం నుండి 42 మంది మరియు ధర్మవరం గ్రామం నుండి 18 మంది, మొత్తం 60 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షలు మంజూరు చేయబడ్డాయి. ఈ రుణ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే సూచించారు.

# లబ్ధిదారులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ జులై 1 ఎల్లో సింగం**

డోన్ పట్టణంలోని కెవిఎస్ కాలనీ ప్రాంతంలో రేషన్ షాప్ ద్వారా లబ్ధిదారులకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే రేషన్ సరుకులు అందుబాటులోకి రావడం పట్లప్రజలకు నిత్యం అవసరమయ్యే రేషన్ సరుకులు అందుబాటులోకి రావడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఎమ్మెల్యే కోట్ల పేర్కొన్నారు.



## జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

# నిన్ను 11సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాదా

- 46, 4, 37వ డివిజన్లలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు, ఇతర పార్టీ ముఖ్య నాయకులు
- 76ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న కష్టం చూడాలన్న దగ్గుపాటి



**అనంతపురం జులై 1 ఎల్లో సింగం**

వైసిపిని 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 76 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతుంటే ఆయన మాత్రం రీకాలింగ్ అంటూ విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. అనంతపురం నగరంలోని పలు కాలనీల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 46, 4, 37వ డివిజన్లలో ఆయన ఇవాళ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీల్లో ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్తూ పింఛన్ దారుల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అర్బన్ నియోజకవర్గంలోని 22,600 పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 2లక్షల 80వేల మందికి 125 కోట్ల రూపాయల పింఛన్లు ఒకటవ తేదీన ఇంటి వద్దకు వచ్చి అందజేస్తున్నామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైతే సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని గాడిలో పెడుతున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చావా, ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా అంటూ జగన్ ని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ఐదు కీలక హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. పోలవరాన్ని నువ్వు పక్కన పెడితే ఏడాదిలోనే 14 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి.. మళ్లీ ఆ ప్రాజెక్టుకు ఊపిరి పోశారన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడితే ఈ సంవత్సర కాలంలోనే 40వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజధానిని నిర్మిస్తున్నారన్నారు. 76ఏళ్ల వయసులో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టం పడుతుంటే జగన్ మాత్రం విషం చిమ్ముతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన డోన్ శాసనసభ్యులు కోట్ల



**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ జులై 1 ఎల్లో సింగం**

డోన్ పట్టణంలోని 1వ వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు. "ప్రతి పింఛన్ మీ భరోసా, ప్రతి రూపాయి మీ అండ," అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కైకలూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి పంపిణీ



**కైకలూరు, జూల్కై 1(ఎల్లో సింగం):**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలంలోని 111, 116, 122వ బూత్‌లో లిలిఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఇంటింటికి వెళ్లి అందజేసే కార్యక్రమం జోరుగా కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని, ప్రజా హామీల కమిటీ ఛైర్మన్, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మార్గదర్శనంలో చేపట్టారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ బంకపల్లి భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు, గునుపూడి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రజల వద్దకు వెళ్లి పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంకల్పాలను సామాజిక స్థాయిలో అందరికీ చేరుస్తున్నామనే నమ్మకాన్ని నాయకులు వ్యక్తపరిచారు.

# సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని తరలిస్తే ప్రజా ఉద్యమం తప్పదు - సిపిఐ

## ప్రజలకు అనుకూలమైన ప్రదేశంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి



**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ జులై 1 ఎల్లో సింగం**

డోన్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అణువు కానీ ప్రదేశానికి తరలిస్తే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య హెచ్చరించారు, ప్రజలకు అనుకూలమైన ప్రదేశంలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు,స్థానిక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా తరలిస్తే అడ్డుకుంటామని సబ్ రిజిస్టార్ కు తెలిపారు, అనంతరం డాక్యుమెంట్ రైటర్స్ ఏర్పాటు చేసిన నిరసన శిబిరం దగ్గర మద్దతు తెలిపి రంగనాయుడు, సుంకయ్య లు మాట్లాడుతూ డోన్ ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండడం వలన వారి పనులు పూర్తి చేసుకుని గమ్యం సకాలంలో చేరుకుంటామని భావన ఉందని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పట్టణ శివారు కి తరలిస్తే ప్రజల్లో స్థానిక ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాష్ రెడ్డి పై చెడు అభిప్రాయం వచ్చేలా ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలి ఉందన్నారు, ప్రజలకు అనుకూలమైన పట్టణ నడిబొడ్డున షాదిఖానా పక్కన దాదాపు కోటి రూపాయలతో నూతన భవనాన్ని నిర్మించారని ఆ భవనం అయితే ప్రజలకు అనుకూలంగా భద్రతాపరంగా బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు, రిజిస్ట్రేషన్ కార్యాలయం అంటేనే డబ్బుతో కూడుకున్నది కాబట్టి పట్టణ శివారికి తరలిస్తే వృద్ధులు మహిళలు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి డబ్బులు తీసుకుని పోవడానికి భయపడే పరిస్థితి ఏర్పడుతుందని, కొంతమంది వ్యక్తుల స్వార్ధ ప్రయోజనాల కోసం కార్యాలయం తరలిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, డోన్ ప్యాపిలి మండల కార్యదర్శులు బి నారాయణ, పి వెంకటేష్, పట్టణ సహాయ కార్యదర్శి రామ మోహన్, చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐవైఎఫ్ కార్యదర్శి కుమార్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు డాక్యుమెంట్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్



**విజయవాడ ఎల్లో సింగం జులై 1**

బోండా ఉమామహేశ్వరరావుగారి ఆదేశాలమేరకు నియోజకవర్గం పరిధి 57వ, డివిజన్ నందు జులై నెల 2025 ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు గులివిందల లీలావతి,ఉషరాణి,రేణుక, సాయి,సరోజ,రమణ, సచివాలయం ఇబ్బంది మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు,

# చింతపర్తిలో టి.బి. ముక్త భారత్‌పై అవగాహన కార్యక్రమం



**చింతపర్తి ఎల్లో సింగం జులై 1**

చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూంజ%) ఆధ్వర్యంలో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ఘనంగా కొనసాగింది. వైద్యాధికారిణి డా. జులేఖా బేగం మాట్లాడుతూ, 100 రోజుల ప్రత్యేక మిషన్‌లో భాగంగా గ్రామాల్లో టి.బి.పై అవగాహన పెంపు, సర్వే, నిర్ధారణ, చికిత్స అంశాలపై గట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పొగత్రాగేవారు, మద్యం సేవించే వారు, గతంలో టి.బి. వచ్చినవారు, హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు, బీఎంఐ తక్కువగా ఉన్నవారు, గర్భిణీలు, షుగర్ ఉన్నవారు వంటి టార్గెట్ గ్రూపులను గుర్తించారు. వారికి తగిన గ్యాస్ ట్రయల్స్, గళ్ళ పరీక్షలు నిర్వహించి, టి.బి. పాజిటివ్ వచ్చినవారికి ఆరు నెలల ఉచిత చికిత్స, పౌష్టికాహారం అందించే పథకం ప్రారంభించారు. చికిత్స పొందే రోగుల ఖాతాల్లో నెలకు రూ.1000/- చొప్పున జమ చేయనున్నారు.అంతేగాక, ప్లాకార్డులతో ర్యాలీ నిర్వహించి, "టీ.బి.ని నిర్మూలిద్దాం %-% ఆరోగ్యాన్ని అందిద్దాం" అనే నినాదాలతో ప్రజలలో చైతన్యం రేకెత్తించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి.బి. పర్యవేక్షకుడు నాగిరెడ్డి, ఏఎన్ఎమ్‌లు భారతమ్మ, వాణి, పురుష ఆరోగ్య కార్యకర్త వలిసాబ్, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతిని కోరి తీర్చిదిద్దే వ్యక్తి ఉపాధ్యాయుడే



**ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ జులై 1 ఎల్లో సింగం**

డోన్ మండలం కొచ్చెర్వు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సుబ్బ రామయ్య పదవీ విరమణ చేసిన సందర్భంగా మంగళవారం పట్టణం లోని లక్ష్మి పంక్షన్ హాల్ నందు జరిగిన పదవీవిరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, మండల విద్యాశాఖాధికారి రామనరసప్ప, యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, డోన్ మండల యూటీఎఫ్ వ్యవస్థాపకుడు రామక్రిష్ణారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, పూర్వ గౌరవాధ్యక్షులు బాబు, %ూఖ% రాష్ట్ర కౌన్సిలర్ ఇక్బాల్, విశ్వనాథ్ లు, %ఖుఖీ% సీనియర్ ఉపాధ్యాయులు మురళి రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, వెంకట రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, తరుణ్, సిఆర్పీ రామాంజనేయులు, తదితర ఉపాధ్యాయులు హాజరై సుబ్బరామయ్య దంపతులకు శాలువా కప్పి పూలమాల సమర్పించి, బహుమతులతో సన్మానించారు.

## శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవం



**చల్లపల్లి జులై 1ఎల్లో సింగం న్యూస్ ,**

చల్లపల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ప్రారంభించారు. చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, జనసేన నేత అడపా రాంబాబు తదితర పెద్దలు సీఐ ఈశ్వరరావుతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. తొలుత సీఐ ఈశ్వరరావు అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అతిథులను ఆలయ కమిటీ పెద్దలు సత్కరించారు.

## సమాజ శ్రేయస్సు లో వైద్యుల పాత్ర కీలకం




**చల్లపల్లి::ఎల్లో సింగం న్యూస్**

సమాజంలో ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యకరమైన జీవన విధానాలను కాపాడడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ (వైద్య అధికారి)డాక్టర్ కె.విజయరావు ను సురేష్ బాబు కలసి అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ క్లిష్ట సమయాలలో రోగుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు వారికి ఓదార్పు, మార్గనిర్దేశం చేయటంలో వైద్యులు పాత్ర అత్యంత విలువైనదని అన్నారు. రోగుల పట్ల సానుభూతి,ఓర్పు దయతో వ్యవహరిస్తూ వ్యాధులకుచికిత్స,నివారణా మార్గాలపై అవగాహన కల్పించే వైద్యులను ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో భాగంగా భావిస్తారన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇచ్చేవారుగా ఉంటారన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ,అన్ని రకాల మందులు,రక్త పరీక్షలు అందుబాటులోకి తెచ్చి ప్రజలకు విలువైన సేవలు అందిస్తున్నారని సురేష్ బాబు తెలిపారు.

# టూ టౌన్ సీఐ గారిని సన్మానించిన రిపోర్టర్స్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1. (ఎల్లో సింగం ప్రతినిధి:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పరిధిలో గల టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సీఐ రమేష్ గారు బదిలీ అయినా పిమ్మట సీఐ ప్రతాప్ గారు మట్వాడ వరంగల్ నందు సీఐ గా సేవలను అందించి తదనంతరం ఐజి రిపోర్ట్ నుంచి నేరుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. సిఐగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు చార్జ్ తీసుకున్నారు. రిపోర్టర్ భూక్య ప్రేమ్ కుమార్ నాయక్ మరియు ఐబీన్ ఛానెల్ సీఈఓ ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి చాలువాతో సత్కరించారు. సిఐ గా చార్జ్ తీసుకున్న మరుక్షణం నుంచి ప్రతి నిమిషం ప్రజల పక్షం లాగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా టూ టౌన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను, దొంగలను మరియు ప్రజల అశాంతికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ కొట్లాటలలో, భూతగాదాలలో అనవసరమైనటువంటి జోక్యం చేసుకోకూడదని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైనటువంటి చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ అనునిత్యం అనుమానాస్పద వ్యక్తులపై నిగా ను పెంచారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు




ఇప్పటినుంచే ప్రారంభించారు. సీఐ ప్రతాప్ గారిని చూసి దొంగలకు రౌడీషీటర్లకు, కొట్లాటలకు భూ కబ్జాలకు పాల్పడేవారు మరియు పేకాట రాయుళ్లు , కొంతమంది రాజకీయ నాయకుల వెన్నుల్లో వణుకు పుట్టిస్తూ నవ్వుతూ నరాలు కట్ చేస్తున్నారు. సీఐ ప్రతాప్ గారి వల్ల చాలావరకు నేరాలు-ఘోరాలు తగ్గే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# సామాజిక సేవలపై ప్రత్యేక దృష్టి

**- ఇందుకూరుపేటలో పింఛన్లు, పాఠశాల, ఆరోగ్య సేవలపై పిఓ ఆకస్మిక పర్యటన**

**- బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన ఐటీడీఏ అధికారి**

**- ప్రతి సేవా రంగంలో నాణ్యతే లక్ష్యం**

**-ఐటీడీఏ పిఓ కట్టా సింహాచలం**





**రంపచోడవరం జులై 1(ఎల్లో సింగం ప్రతినిధి):**

రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మంగళవారం దేవిపట్నం మండలంలోని ఇందుకూరుపేట గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛన్లు ఇంటి ముంగిటకే చేరేలా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు వీలైనంత త్వరగా అందించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, వీధులు పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, తాగునీరు, పాఠ్యపుస్తకాల సరఫరా వంటి అంశాలపై అధికారులను ఆరా తీశారు. ప్రతి అంశంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం ప్రతిరోజూ మెనూ, వైద్యం, మౌలిక సదుపాయాల అమలుపై నిఘా పెట్టాలని పీఓ పేర్కొన్నారు.

# వంగవీటి రంగా జయంతి విజయవంతం చేయండి

## ఈ నెల 4న రక్తదాన శిబిరం - యాసం చిట్టిబాబు విజ్ఞప్తి

**అవనిగడ్డ::: జులై 1::ఎల్లో సింగం న్యూస్**

ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78 జయంతి వేడుకలు ఈ నెల 4వ తేదీ నిర్వహించనున్నట్లు రాధా రంగా మిత్ర మండలి నాయకులు యాసం చిట్టిబాబు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ రంగా జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు అవనిగడ్డ గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర వంగవీటి మోహనరంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం గవర్నమెంట్ హాస్పటల్ రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ భవన్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ %ం% డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, గ్రామీణ యోజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభిస్తారని, సాయంత్రం 4 గంటలకు అశ్వరావుపాలెం గ్రామంలో మొక్కలు పంపిణీ



జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గుడివాక శివరామ్, బచ్చు రఘునాథ్, అవనిగడ్డ ప్రకాశం, అన్నపరెడ్డి రాందాస్, అన్నపరెడ్డి లక్ష్మణ, యలవర్తి చిన్న, తుంగల సుధాకర్, మొగల్ మురాద్, లింగం బాబురావు, పిరాటి రాంబాబు, పసుపులేటి లాల్, అవనిగడ్డ శివరామకృష్ణ, గరికపాటి శ్రీనివాసరావు, బొగాది బాలకృష్ణ, మత్తి మురళి, యాసం వెంకటేశ్వరరావు, కౌతవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

**చిత్తూరు: జూలై 01/(ఏలో సింగం)**

చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, సీనియర్ టీడీపీ నేతల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీ సి.ఆర్.రాజన్ చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ మాజీ ఎమ్మెల్సీ శ్రీ దొరబాబు చూడా చైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత తెలుగు



దేశం పార్టీ నాయకులు చంద్రప్రకాష్, కాజూరి బాలాజీ, శ్రీధర్ వర్మ తదితరులుపాల్గొన్నారు.

# సోలాబొంగుకు అభివృద్ధి బాట

## -పాఠశాల, రోడ్డు మంజూరుకు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

**రంపచోడవరం జులై 1(ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ సోలాబొంగు గ్రామంలో పాఠశాల సదుపాయం,రోడ్డు సదుపాయం లేదని రైవాడ జలాశయం నాటుపడవలో అనకాపల్లి జిల్లాకు విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్నారని పేపర్ లో చూసి స్పందించారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కనీసం సోలాబొంగు గ్రామం లాంటి ఎన్నో గ్రామాలు ఉన్న స్పందించలేదని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఏడాది లోనే సోలాబొంగు గ్రామంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే సోలాబొంగు గ్రామంలో నాన్ రెసిడెన్సీయల్ స్పెషల్ సెంటర్(పాఠశాల)అలాగే 2.75 కోట్లతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో రోడ్డు మంజూరు చేసినందుకు సోలాబొంగు గ్రామ ప్రజల తరపున రాష్ట్ర జీసీసీ చైర్మన్,



మాజీ మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు

# స్థానిక సమరానికి సిద్ధం కండి

- కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి రామసహాయం పిలుపు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి
- లక్ష్మిదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 (ఎల్లో సింగం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం లక్ష్మిదేవిపల్లి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మిదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపి కి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్



పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మిదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను,గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన అరకు పార్లమెంట్ ఇంచార్జ్ పుట్టినరోజు వేడుకలు

## పాల్గొన్న రంపచోడవరం జనసేన నాయకులు పండా వరలక్ష్మి దంపతులు

**రంపచోడవరం జూలై 1( ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పార్లమెంట్ జనసేన ఇంచార్జ్ వంపూరి గంగులయ్య పుట్టినరోజు వేడుక పాడేరు నందు ఆయన స్వగృహం లో అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఏజెన్సీ ప్రాంతం లో గిరిజన హక్కుల కొరకు అలుపెరుగని పోరాటం చేస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న వంపూరి గంగులయ్య కు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలకు రంపచోడవరం జనసేన పార్టీ వీరమహిళ పండా వరలక్ష్మి, పోతురాజు దంపతులు పాల్గొన్నారు.వరలక్ష్మి దంపతులను ఆయన ఆత్మీయంగా పలకరించారు.అనంతరం జనసేన వీరమహిళ వరలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గిరిజనులకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ గిరిజన ప్రజల కోసం తన జీవితం అంకితం చేసిన




వంపూరి గంగులయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రంపచోడవరం యువ నాయకులు వినోద్ కుమార్, రంపచోడవరం,పాడేరు, అరకు నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 8977769871కి కాల్ చేయండి

## -247 రోగులకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## -ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్ల ఆవిష్కరణ




**అనంతపురంజులై 1(ఎల్లో సింగం ప్రతినిధి):**

అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నిత్యం వందలాది మంది రోగులు, వారి అటెండర్లు వస్తుంటారు. అయితే అక్కడ ఓపీ దగ్గర నుంచి అడ్మిషన్, డిశ్చార్జిల వరకు ఎక్కడికి వెళ్లాలి.. ఎవర్ని అడగాలి వంటి వాటి మీద అవగాహన లేక చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం, అపరిశుభ్రత, డబ్బులు అడగటం వంటివి కూడా ఎదురవుతుంటాయి. అయితే ఇలా సమస్యలు వచ్చినప్పుడు ఎవర్ని సంప్రదించాలని తెలియదని.. అందుకే ప్రత్యేకంగా ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారిని సంప్రదించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం ఒక కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేసినట్టు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్లను ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆసుపత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ ఆత్మారామ్, ప్రొఫెసర్ శ్రీనివాస శౌరి, వైద్యులు సౌజన్య కుమార్, శివ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, సమాచార వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 8977769871కి కాల్ చేయాలన్నారు. ఇది మీకున్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఏవైనా ఫిర్యాదులు ఉన్నా స్వీకరిస్తారని చెప్పారు. 24%ఇ%7 రోగులకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గించకుండా చేయాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాసుపత్రి యాజమాన్యం దీనిని తీసుకొచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. దీనిపై ఆసుపత్రిలో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు..

# రంగినేని చెంచయ్యనాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు



**శ్రీకాళహస్తిజులై 1(ఎల్లో సింగం ప్రతినిధి):**

శ్రీకాళహస్తి నియోజకవర్గం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. పిలిస్తే పలికే నాయకుడు స్నేహబంధు ప్రతి ఒక్కరికి తన వంతు కృషి చేసే నాయకుడు రంగినేని చెంచయ్యనాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు

## బాలాజీ నగర్ నారాయణ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



నెల్లూరు జూలై1ఎల్లో సింగం (ప్రతినిధి):

నగరంలోని బాలాజీ నగర్ నారాయణ ఇంగ్లీష్ మీడియం ఒలంపియాడ్ స్కూల్ లో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై డాక్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది జులై 1న స్వర్గీయ పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవలకు గుర్తుగా డాక్టర్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు దేశానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని డాక్టర్స్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఏజీఎం రవి వర్మ, ఆర్ ఐ ఆదిశేషయ్యలు, ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ ఏవో వేణు రెడ్డి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## నారాయణ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

### కాకినాడ నారాయణ స్కూల్లో జరిగిన డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న వేమిరెడ్డి



కాకినాడ జూలై1:ఎల్లో సింగం

కాకినాడ నారాయణ ఇంగ్లీష్ మీడియం ఒలంపియాడ్ స్కూల్ లో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై డాక్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది జులై 1న స్వర్గీయ పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవలకు గుర్తుగా డాక్టర్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు దేశానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని డాక్టర్స్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వైద్యుల వేషధారణలో అలరించారు. అనంతరం స్థానిక వైద్యులు విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు

- డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభం
- అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ఇంటికింటికి తీసుకెళ్లే బూత్ సభ్యులు
- గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం జులై 1(ఎల్లో సింగం ప్రతినిధి):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా "సుపరిపాలనకు తొలిఅడుగు" పేరుతో డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ నెల 30 రోజుల పాటు జరుగనున్న ఈ ప్రచారంలో బూత్ సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించి, టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, జగన్ పాలనలో పెన్షన్, వేతనాలు, వ్యవసాయ వనరులు సకాలంలో అందలేదని, అదే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి నెలలోనే పెన్షన్ రూ.4 వేలకి పెంచి, సంక్షేమాన్ని ఇంటి ముందుకే తీసుకెళ్లిందని చెప్పారు.తల్లికి వందనం, దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 24 గంటల్లో ధాన్య రుసుము చెల్లింపు, 67 లక్షల విద్యార్థుల తల్లులకు నేరుగా నగదు బదిలీ, డీఎస్సీ భర్తీ ప్రక్రియ మొదలవుతున్నాయి. మత్స్యకారులకు వేట విరామ భృతి రూ.20 వేలకు పెంపు, ఉచిత ఇసుక విధానం పునరుద్ధరణ వంటి చర్యలు పేదల అభివృద్ధికి అద్భుత ఉదాహరణలుగా నిలుస్తున్నాయని అన్నారు.

# కాసరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

- ఉపాధి పనులపై సమీక్షా సమావేశం
- ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేసిన టీడీపీ నేతలు, సచివాలయ సిబ్బంది
- తొట్టంబేడు మండలంలో ఉపాధి పనుల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో సమీక్ష
- గ్రామ అభివృద్ధికి ఎన్టీఆర్ భరోసా
- ఉపాధి హామీ పనులకు దిశానిర్దేశం





శ్రీకాళహస్తి, జూలై 1(ఎల్లో సింగం)

శ్రీకాళహస్తి నియోజకవర్గం కాసరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా కొనసాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి, నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు తెలుగుదేశం పార్టీ నేతలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, బూత్ కన్వీనర్ బొర్రా గిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు పర్చూరు వెంకటరమణ గౌడ్, ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఇదే రోజు శ్రీకాళహస్తి పంచాయతీ రాజ్ భవనంలో ఉపాధి హామీ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచడం ద్వారా ప్రతి పంచాయతీలో పని అవకాశాలు మెరుగవ్వాలని, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేంద్రనాథ్, పీఆర్ఈ ప్రీతి రెడ్డి, ఏపీఒ కళ్యాణి, తదితర అధికారులు మరియు మండల పార్టీ అధ్యక్షుడు ముని రాజా నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వాదపల్లి జయచంద్ర నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ ఇంజినీర్లు, గ్రామస్థాయి సిబ్బంది కూడా చురుకుగా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పేదరికంలో వికసించిన విద్యా కుసుమాలు చేయూతను అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు



. మచిలీపట్నం::: జులై 1::ఎల్లో సింగం న్యూస్

పేదరికంలో పుట్టిన ఇద్దరు అక్కచెల్లెళ్ళు తమ ప్రతిభతో ట్రిబుల్ ఐటీ లో సీట్లు సంపాదించుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు విద్యార్థులకు మచిలీపట్నం లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ మరియు మైత్రి ఫౌండేషన్ ఆర్థిక సహాయాలు అందజేశాయి. దేశాయ్ పేట మున్సిపల్ హైస్కూల్లో ఈ ఏడాది పదవ తరగతిలో స్కూలు ఫస్ట్ వచ్చిన సంబోజు షణ్ముఖరాణి 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించింది. షణ్ముఖ రాణి కి శ్రీకాకుళంలో ట్రిబుల్ ఐటీ లో సీటు వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం షణ్ముఖరాణి అక్క ఝాన్సీ రాణి కి అత్యధిక మార్కులు రావడంతో నూజివీడు ట్రిబుల్ ఐటీ లో సీట్ వచ్చింది. తండ్రి అంగవైకల్యంతో సంపాదన లేదు. ప్రభుత్వ పెన్షన్ జీవనాధారం. తల్లి రోల్డ్ గోల్డ్ దినసరి కూలీలతో కుటుంబాన్ని నడుపుతుంది. ప్రతిభ గల విద్యార్థినులకు సహాయం అందించాలని మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున న్యాయవాది లంకిశెట్టి బాలాజీ విశ్వబ్రాహ్మణ వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతిభ కలిగిన అక్క, చెల్లెలు చదివించడానికి దాతలు స్వచ్ఛంద ప్రతిభ కలిగిన అక్క, చెల్లెలు చదివించడానికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.. మచిలీపట్నంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్ సేవలు ఆదర్శప్రాయమని నోబెల్ హై స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు న్యాయవాది మద్దాల సువర్ణ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కమ్మిల విజయకుమార్, లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకులు లంకిశెట్టి హరినాథ్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in